www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 9 అక్టోబర్ 2023

ఇక నుంచి తిరుపతి రోడ్లపై

డబుల్ డెక్కర్ బస్సులు.. రయ్.. రయ్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

తిరుపతి వాసులకు డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. పలు పర్యాటక ప్రాంతాలను చుట్టివచ్చేలా ప్రత్యేక రూట్‌ను తిరుపతి నగరపాలక సంస్థ సిద్ధం చేసింది. తిరుపతి అందాలను ఆస్వాదిస్తూ రెండంతస్తుల బస్సుల్లో ప్రయాణం చేయడం ఒక గొప్ప అనుభూతిగా ఉండనుంది. నగరవాసులతో పాటు జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను, సందర్శకులను సైతం విశేషంగా ఆకట్టుకొనే విధంగా ఉన్న డబుల్ డెక్కర్ బస్సులున్నాయి. పర్యావరణ హితం, కాలుష్య నివారణతో పాటు ప్రజలకు మెరుగైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగించేందుకు తిరుపతి నగరపాలక సంస్థ ఈ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. అంతే కాకుండా నగరంలో డబల్ డెక్కర్ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను ప్రారంభించడంతో పాటు త్వరలో మరిన్ని బస్సులు అందుబాటులోకి తీసుకురానున్నది. డిప్యూటీ మేయర్ అభినయ్ చొరవ మేరకు అత్యాధునిక సాంకేతిక సామర్థ్యంతో రూపొందించిన ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్‌లు అందుబాటులోకి వచ్చాయి. నగరంలో ట్రయిల్ రన్ చేసిన కొత్త బస్సును భూమన అభినయ్ పరిశీలించారు. ప్రైవేట్ బస్సులకు దీటుగా అత్యాధునిక సౌకర్యాలతో ఈ బస్సు తీసుకువచ్చారు. నగరానికి వచ్చిన వారు వాటిని ఆసక్తిగా చూడటమే కాదు అందులో ప్రయాణించి ప్రత్యేక అనుభూతిని పొందవచ్చు. ఈ బస్సుల్లో ప్రస్తుతానికి జర్నీ ఫ్రీ, టికెట్ అవసరం లేకుండానే ప్రయాణం చేయవచ్చు. వారం రోజుల తర్వాత మినిమం ఛార్జీ విధించే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ఒక్కో ట్రిప్పుకు ఒక్కొక్కరి నుంచి రూ.50లు మాత్రమే వసూలు చేసే అవకాశం ఉంది. వీటిని చూసేందుకు కూడా జనాలు అమితాసక్తిని కనబరుస్తున్నారు. పర్యాటకుల స్పందన బట్టి మరిన్ని బస్సులు తీసుకువచ్చే ఆలోచనలో తిరుపతి నగర పాలక సంస్థ ఉంది.

పనిచేయని రేషన్ సర్వర్లు

- నిలిచిపోయిన నిత్యావసరాల సరఫరా
- రెండు రోజులుగా పడికాపులు
- అవస్థలు పడుతున్న కార్డుదారులు



ఈ పోస్ మిషన్లో దయచేసి మళ్ళీ ప్రయత్నించండి అని చూపుతున్న దృశ్యం

ప్రజాశక్తి- సోమల:

మండల కేంద్రమైన సోమలలోని రామాలయం పక్కనున్న చౌకదుకాణ కేంద్రం వద్ద ఆదివారం ఉదయం నుండి సాయంత్రం ఏడు వరకు నిత్యావసర సరుకుల కోసం కార్డుదారులు ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్వర్ సమస్యతో ఈపాస్ మిషన్ పనిచేయకపోవడం తదితర సమస్యలతో కార్డుదారులు చౌక దుకాణం వద్ద పడిగాపులు ఉన్న పరిస్థితి కనిపించింది. కొంత సమయం మాత్రమే మిషన్ పనిచేయడంతో ఒకరిద్దరికి మాత్రమే సరుకులు ఇచ్చారు. ఆ తర్వాత ఈపాస్ మిషన్ మోరాయించడంతో కార్డుదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రెండు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని, తాము కూలి పనులను కూడా వదులుకొని నిత్యావసర సరుకుల కోసం వస్తే ఇక్కడ సర్వర్ సమస్య మిషన్ పనిచేయకపోవడం కారణంగా వట్టి చేతులతో తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా మండలంలో అన్ని చౌకదుకాణాలలో ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు కార్డుదారులు ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించి త్వరితగతిన కార్డుదారులకు నిత్యావసర సరుకులు అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిత్యావసర సరుకుల కోసం చౌక దుకాణం వద్ద వేచి ఉన్న కార్డుదారులు

మహిళపై చిరుత దాడి

దాడిలో గాయపడిన మహిళ

ప్రజాశక్తి- వెదురుకుప్పం

గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి సమీపంలోగల ఓ తెల్లరాతి కంకర క్వారీ వద్ద మహిళపై చిరుత పులి దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. శ్రీలక్ష్మీ శ్రీనివాస స్టోన్ క్రషర్‌లో పనిచేస్తున్న కూలీలకు భోజన తయారీదారుగా వ్యవహరిస్తున్న తిరుపతి జిల్లా వెంకటగిరి ప్రాంతానికి చెందిన శైలజ ఆదివారం మధ్యాహ్నం కాలకృత్యాలు తీర్చుకోవడానికి తాము నివాసముంటున్న ప్రాంతానికి కొద్ది దూరం వెళ్లినట్లు తెలిపారు. అక్కడే పొదల్లో పొంచి ఉన్న చిరుత పులి మహిళపై ఒక్కసారిగా దాడి చేయడంతో ఆమె భయాందోళనకు గురై గట్టిగా కేకలు వేయడంతో చిరుత పారిపోయినట్లు తెలిపారు. చిరుత దాడిలో గాయపడిన మహిళను పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. మహిళపై చిరుత దాడి విషయమై అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ మహిళపై దాడికి పాల్పడింది చిరుత పులి కాకపోవచ్చు అని, హైనాగా ఉండొచ్చని అంటున్నారు. సంఘటనా స్థలంలోని పాదముద్రలు, మహిళకు అయిన గాయాలను పరిశీలించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

జ్వరాల నుంచి ప్రజలను కాపాడండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

జిల్లా వ్యాప్తంగా ప్రజలు జ్వరాలు, జలుబు, దగ్గు అనారోగ్యాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వీరికి మెరుగైన వైద్యసేవలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో క్యాంపులు నిర్వహిస్తున్నప్పటికీ దీనిపై ప్రజలకి సరైన అవగాహన లేకపోవడంతో అందరికీ వైద్యసేవలు అందడం లేదని అన్నారు. ప్రజలు దగ్గు, జలుబు, జ్వరాలతో గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ఆశ్రయిస్తూ వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకున్న పరిస్థితి జిల్లాలో ఉందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందక సరైన సిబ్బంది లేక వైద్యసేవలు అందడం లేదని, దీంతో ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రజలు పరుగులు తీస్తున్నారని, ఇదే అదునుగా ప్రైవేట్ ఆసుపత్రులు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ రకరకాల పరీక్షలు పేరుతో వేలాది రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. జిల్లా మెడికల్ అధికారులు నిర్లక్ష్యం వలన జిల్లాలోని అనేక పీఎస్సీలో ప్రజలకు మందులు అందుబాటులో లేవని, అదేవిధంగా జిల్లాలో జనాభా ప్రాతిపదికన ఆశా కార్మికులు సంఖ్య కూడా తక్కువగా ఉందని దీంతో ఉన్న ఆశా కార్మికులపై పని ఒత్తిడి పెరిగిపోవడంతో వారు కూడా రకరకాల అనారోగ్యానికి గురై చనిపోతున్న పరిస్థితి చూస్తున్నామని అన్నారు. అదేవిధంగా జిల్లాలో అనేక పాఠశాలలో హాస్టల్లో విద్యార్థులకు కళ్లకలక విస్తృతంగా వస్తోందని, దీనిపై పాఠశాలల్లోనే హాస్టల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి విద్యార్థులకు వైద్యసేవలు అందించాలన్నారు. గ్రామీణస్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహించి మందులు సరఫరా చేయాలన్నారు. అనేక పిహెచ్‌సీలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో వైద్యసేవలు సక్రమంగా అందడం లేదని తెలిపారు. చిత్తూరు నగరం ఇతర మున్సిపాలిటీలో ప్రైవేట్ ఆస్పత్రుల రోగులతో కిటకిటలాడుతున్నాయని, ప్రభుత్వం పెరుగైన వైద్యసేవలు అందిస్తే ఇలాంటి పరిస్థితి ఉండదని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులపై జిల్లా మెడికల్ ఆఫీసర్లు, కలెక్టర్ జోక్యం చేసుకొని జరుగుతున్న దోపిడీపై పర్యవేక్షణ నిరంతరం ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.

కరెంట్ ఛార్జీల పెంపు దారుణం

నేడు వామపక్షాల నిరసన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ భారాలను విరమించుకోవాలని కోరుతూ సోమవారం గాంధీ విగ్రహం ఎదుట సిపిఎం, సిపిఐ నేతృత్వంలో నిరసన వ్యక్తం చేయనున్నట్లు ఆదివారం సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వాడ గంగరాజు, నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యుత్ వినియోగదార్లు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కొనసాగుతున్న డెయిరీ కార్మికుల రిలే దీక్ష

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పాత బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట విజయ సహకార డెయిరీ కార్మికులు 26రోజులుగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడక పోవడం దారుణంగా ఉందని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయి వేతనాలు చెల్లించేంత వరకు ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

నిరసన వ్యక్తం చేస్తున్న విజయ సహకార డెయిరీ కార్మికులు

రాష్ట్రస్థాయి పోటీలకు సోమల విద్యార్థి

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అజయ్ కుమార్ రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైనట్టు పిడి కరుణానిధి తెలిపారు. ఆదివారం తిరుపతిలోని ఎస్‌పిజెఎం మునిసిపల్ పాఠశాలలో నిర్వహించిన అండర్- 19 టెన్ అంతర్ జిల్లాల పోటీలలో అత్యంత ప్రతిభకనబరిచి త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో ఏలూరులో నిర్వహించనున్న పోటీలలో పాల్గొననున్నట్లు ప్రధానోపాధ్యాయులు నాగరాజు తెలిపారు. కాగా ఇదే విద్యార్థి త్రోబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పిడి తెలిపారు. కాగా విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

- ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ మురళికృష్ణ

రైతు సేవలో వ్యవసాయశాఖ..

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

రైతుల సంక్షేమం ప్రభుత్వ పథకాలతో చేయూత, సాగుకు సహకారం అందించడం వ్యవసాయశాఖ లక్ష్యం ఇందు కోసం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఖరీఫ్, రబీ సాగు రైతులకు సలహాలు, సూచనలు అందించడంతో పాటు ప్రభుత్వం అందించే రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకొనేలా వ్యవసాయశాఖ కృషి చేస్తోంది. జిల్లాలో వేరు ఖరీఫ్‌లో వేరుశనగ సాగు అధికశాతం ఉంటుంది. తూర్పు మండలాల్లో వరి సాగు విస్తీర్ణం ఎక్కువశాతం ఉంటుంది. ఎక్కువ మంది రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. నేడు ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. వీటిని సద్వినియోగం చేసుకోని రైతులు అభివృద్ధి చెందాలని ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూ లో జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ మురళికృష్ణ సూచించారు.

ప్రజాశక్తి : ఈ ఏడాది రబి సాగు ఎంత?

జేడి: ఈ ఏడాది రబీ 2023 సీజన్‌లో 1,38,738 హెక్టార్లు (చిత్తూరు-29026, తిరుపతి- 96204, అన్నమయ్య- 13508) సాధారణ విస్తీరంగాను, 1,08,211 హెక్టార్లు (చిత్తూరు- 19,226, తిరుపతి-8,186, అన్నమయ్య- 10,799) సాగు అయ్యింది.

ప్రజాశక్తి : ఈ క్రాపు బుకింగ్ ఏ మేరకు పూర్తి చేశారు?

జేడి: ఖరీఫ్ 2022 సీజన్‌లో 2,69,751 (చిత్తూరు- 1,96,831, తిరుపతి- 45,082, అన్నమయ్య- 69,394) మంది రైతులు, 11,02,606 ఎకరాలు (చిత్తూరు- 3,49,353, తిరుపతి- 1,05,000, అన్నమయ్య- 145903). రబీ 2022- 23 సీజన్‌లో 1,08,962 (చిత్తూరు- 46,104, తిరుపతి- 37,901, అన్నమయ్య -24,957) మంది రైతులు, 1,82,300 ఎకరాలు (చిత్తూరు- 62,209, తిరుపతి-79,252, అన్నమయ్య -40839) ఈ-క్రాపు బుకింగ్ చేయడం జరిగింది.

ప్రజాశక్తి: డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా, పియం కిసాన్ ఎంత మంది రైతులకు అందించారు?

జేడి: 2022-23 సంవత్సరంలో రైతు భరోసా 4,39,167 రైతు కుటుంబాలకు (చిత్తూరు- 2,23,092, తిరుపతి- 1,03,732, అన్నమయ్య- 1,12,343) రూ.330.67కోట్లు (చిత్తూరు- 166.64కోట్లు, తిరుపతి 79.12కోట్లు, అన్నమయ్య 84.91 కోట్లు) రైతుల ఖాతాలకు జమ జేయటం జరిగింది. అలాగే పియం. కిసాన్ 2022-23 సంవత్సరం 4,21,815 రైతు కుటుంబాలకు (చిత్తూరు- 2,22,374, తిరుపతి- 88,825, అన్నమయ్య - 1,10,816) రూ.242.18 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగింది.

ప్రజాశక్తి: వైఎస్ఆర్ సున్నా వడ్డీ ద్వారా ఎంత మంది రైతులు ప్రయోజనం పొందారు?

జేడి: వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు 2021 సంవత్సరంకు సంబందించిన 48,395మంది రైతులకు (చిత్తూరు 91,777, తిరుపతి 3,909, అన్నమయ్య 12,709), రూ.62.24 కోట్లు (చిత్తూరు 8.47కోట్లు, తిరుపతి 0.82కోట్లు, అన్నమయ్య 2.95కోట్లు) వడ్డీ రాయితీ రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగింది.

ముగిసిన 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి- కార్వేటినగరం: డిప్యూటీ సీఎం కళ్ళత్తూరు నారాయణస్వామి స్వగ్రామమైన పాదిరికుప్పంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా పాదిరికుప్పం అక్కడక్కడ డ్రైనేజీ కాలువలపై మూతలు ఏర్పాటు చేపట్టాలని, అలాగే ఇళ్ల పైన విద్యుత్ లైన్‌లో తొలగించాలని విద్యుత్ ఏఈ రియాజును డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఊతుకోట శ్రీనివాసులు క్రెన్ సహకారంతో మంత్రి నారాయణస్వామి, ఆయన కుమార్తె కపాలక్ష్మి, ఎంపీపీ లతా బాలాజీ మండల కన్వీనర్ శేఖర్ రాజులకు గజమాలతో స్వాగతం పలికారు. అదేవిధంగా చరణ్, దాము, చిరంజీవులు ఆధ్వర్యంలో గజమాలలు వేసి పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం విద్య, వైద్య రంగాలను అభివద్ధి చేశారని పేర్కొన్నారు. విద్యార్థులందూ చదువుకోవాలని నాడు- నేడు పాఠశాలల అభివద్ధి చేశారని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లు, ఆలాత్తురులో వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని టీటీడీలో చేర్పించిన ఘనత సీఎంకి దక్కుతుందన్నారు. అదేవిధంగా కార్వేటినగరంలో స్కంద పుష్కరణిలో నీరాలు మండపం ఏర్పాటు చేయడం జరిగిందని, కార్వేటినగరం, పెనుమూరులో 50 పడకల ఆసుపత్రి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మాజీ కన్వీనర్ కన్వీనర్ ధనంజయ వర్మ, మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ పురంధర్, సింగల్ విండో అధ్యక్షులు లోకనాథ్‌రెడ్డి, మాజీ తుడ ప్లానింగ్ అధికారి కష్ణారెడ్డి, వైసీపీ నాయకులు దాము, చిరంజీవి, వెంకటస్వామి, సుబ్రహ్మణ్యం, రాజారత్న, జయచంద్ర పాల్గొన్నారు.

గజమాలతో మంత్రికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

రాష్ట్రస్థాయి టెక్వాండో పోటీలకు

పెరుమాళ్ళపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి- సోమల: తిరుపతి రూరల్ పెరుమాళ్ళపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన టెక్వాండో స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు పిఈటి బి.నాగమల్లేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల పరిధిలో అండర్ 17 టెక్వాన్డో పోటీలను పెరుమాళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించడం జరిగిందని ఈ పోటీలలో దాదాపు 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని ఇందులో తమ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్టు తెలిపారు. పదవ తరగతి చదువుతున్న గీతిక, శివ, నవీన్, 9వ తరగతి చదువుతున్న కష్ణ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ 2017 సంవత్సరం నుండి పెరుమాలపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన 73మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి, 14 మంది జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని పతకాలు సాధించడం పీఈటి నాగమల్లేశ్వరి కషి ఫలితంగానే జరిగిందని అన్నారు. పాఠశాల నుండి విద్యార్థులు క్రీడల పరంగా మరింత అభివద్ధి చెంది రాష్ట్ర జాతీయస్థాయి పోటీలలో మెడల్స్ సాధించే విధంగా మరింత ప్రోత్సహించేందుకు పాఠశాలకు తన వంతు సహాయంగా 25వేల రూపాయల విరాళాన్ని అందజేస్తున్నట్లు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రకటించారు. ఆదివారం నిర్వహించిన టైక్వాండో పోటీలలో పెరుమాళ్ళపల్లి పాఠశాలకే చెందిన ఏడు మంది విద్యార్థులు సిల్వర్, నలుగురు విద్యార్థులు కాన్స్య పతకాలను సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు నాగమణి తెలిపారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు. పాఠశాల పేరును రాష్ట్రస్థాయిలో నిలుపుతున్న పీఈటీని ఘనంగా సన్మానించారు.

ఏపీ సిపిఎస్ఈఏ జిల్లా నూతన అధ్యక్షులు సమీర్

సిపిఎస్ రద్దయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తాం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

పదవీ విరమణ అనంతరం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల శేషజీవితానికి ప్రధాన ప్రతిబంధకంగా పరిణమించే కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్)ను రద్దు చేసేంతవరకు తమ పోరాటాలను కొనసాగిస్తామని ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ సిపిఎస్ ఈఏ) చిత్తూరు జిల్లా నూతన అధ్యక్షులు కె.సమీర్ స్పష్టం చేశారు. ఈమేరకు ఆదివారం స్థానిక సీబీ రోడ్డులోని ఏపీ సీపీఎస్ ఈఏ కార్యాలయంలో ఆ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పచ్చార్ల సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఎన్నికలు నిర్వహించి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలో సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా సమీర్‌తో పాటు అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్.లత, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.నరసింహులు, అదనపు ప్రధానకార్యదర్శిగా కెఆర్.అమర్నాథ్, కోశాధికారిగా రాజేష్, మహిళా అధ్యక్షురాలుగా జి.సుబ్బలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్లుగా సి.జయప్రకాష్, కే.వినోద్, రిజ్వాన్, రమణయ్య, శ్రావణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్, సమీర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచిన అనంతరం ఉద్యోగ ఉపాధ్యాయులను వారి ఇళ్ల వద్ద, పాఠశాల వద్ద ముందస్తుగా అరెస్టులు చేయడం వేధింపులు గురిచేస్తున్న ఘనత ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసిపి ప్రభుద్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తాను ఎన్నికలకు ముందు నిర్వహించిన పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దారుణమన్నారు. తాను అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి... సిపిఎస్‌ను రద్దు చేయకపోగా అందుకు విరుద్ధంగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎటువంటి ప్రయోజనాలు చేకూర్చని గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్)ను అసెంబ్లీలో పాస్ చేయించి అమలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో పాస్ చేయించిన 20 పేజీలు కలిగిన జిపిఎస్ విధానంలోని ప్రధాన అంశాలు పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు ఎటువంటి ప్రయోజనాలు చేకూర్చకపోగా, భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. జీతాల చెల్లింపులోనూ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందన్నారు. దీంతో అనేకమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజుల పాటు ప్రభుత్వ నియమ, నిబంధనలకనుగుణంగా పనిచేసిన ఉద్యోగులు తమ జీతాల కోసం ఎదురు చూడాల్సిన దౌర్భాగ్యంనెలకొందని, ఈ విధానం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏపి సిపిఎస్ ఎంప్లాయీస్ అసోషియేషన్ జిల్లా నూతన కార్యవర్గం

సమావేశం నిర్వహిస్తున్న జనసేన నాయకులు

జనసేన కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి- గుడిపల్లి: జనసేన జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్ ఆదేశా ల మేరకు కుప్పం నియో జకవర్గం గుడిపల్లి మండ లం లోని 50 మంది జనసైనికుల సమక్షంలో 18 గ్రామ పంచాయతీ కమిటీలు, కొన్ని పంచాయతీ ఇన్‌ఛార్జిలను నియమించారు. జనసేన క్రియాశీలక సభ్యత్వాలు, కిట్లు పంపిణీ, మండలంలోని జనసేన దిశ నిర్దేశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు అమీర్, జన సైనికులు పాల్గొన్నారు.

మాజీ రాజ్యసభ, శాసనసభ సభ్యులకు సత్కారం

ప్రజాశక్తి - బంగారుపాలెం: మాజీ శాసనసభ్యులు ఎన్ పి వెంకటేశ్వర చౌదరి,మాజీ రాజ్యసభ సభ్యులు ఎన్ పి దుర్గా రామకృష్ణ బంగారుపాళ్యం వారి అభిమానులు సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎన్ పి సి నాయుడు పార్క్ ఆవరణలో మాజీ రాజ్యసభ , శాసనసభ సభ్యులు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రాజకీయాలకు ప్రస్తుత రాజకీయాలకు చాలా తేడా ఉందని అప్పటి రాజకీయాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బాను ప్రకాష్ , అభిలాష్ చౌదరి , విగేష్ కుమార్ , హరి ప్రసాద్ రెడ్డి , శరత్ బాబు , జనార్ధన్ నాయుడు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గుడూరు పట్టణం లోని గమళ్ల పాలెం ప్రాంతంలో ఉన్న ఓం శ్రీ సాయి రాం వృద్ధాశ్రమంలో ఆదివారం శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహురాలు కల్యాణి పాల్గొన్నారు.

కిడ్నీ బాధితులకు ఆర్థికసాయం అందిస్తున్న దాతలు

కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి చేయూత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని తూర్పు వీధి గిరిజన కాలనీ కి చెందిన పామూరు వెంకటమ్మ నిరుపేద యువతి గత రెండు ఏళ్లుగా కిడ్నీ సంబంధించిన వ్యాధి తో పడుతోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న మైత్రి అసోసియేషన్ మిత్రబృందం 7,700 రూపాయలను ఆదివారం బాధితురాలు ఇంటికి వెళ్లి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్నేహితుల సహకారంతో తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ దృక్పథాన్ని అలవరచుకో వాలన్నా రు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సభలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న సామాజిక తనిఖీబృందం..

సామాజిక తనిఖీ గ్రామ సభ సమావేశాలు

ప్రజాశక్తి -ఏర్పేడు : మండలంలోని ఎండి పుత్తూరు , పాత వీరాపురం, రాజుల పాలెం, గుండ్ల కండ్రిగ , చినుపల్లి గ్రామ పంచాయతీలలో 16 వా రౌండ్ సోషల్ ఆడిట్ గ్రామసభ సమావేశాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తనిఖీ అధికారి డిఆర్పి అనిల్ మాట్లాడుతూ ఎండి పుత్తూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులలో డిక్సన్ కంపెనీ వద్ద నాటిన చెట్లు చాలా బాగా పెరిగి ఆహ్లాదకరంగా ఉన్నాయని ఇందుకు సహకారం అందించిన సర్పంచ్ కందటి మోహన ప్రియకి , ఫీల్డ్ అసిస్టెంట్‌కి, ఉపాధి కూలీలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చేపట్టిన పనులలో ఎటువంటి అవకతవకలు జరగలేదని తనిఖీ అధికారి తెలిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌరీ, ఉపాధి హామీ ఏపీఓ దేవరి, టెక్నికల్ అసిస్టెంట్ రవీంద్రుడు, పంచాయతీ కార్యదర్శి లోకముని,ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామల, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీలకు గజమాలతో సన్మానిస్తున్న మన్నసముద్రం గ్రామస్తులు

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే, ఎంపీ

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలం మన్న సముద్రం గ్రా మం లో ఎమ్మెల్యే బియ్యపు మధు సూద న్ రెడ్డి, ఎంపీ మద్దెల గురు మూర్తి లకు గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొ న్నారు. ఈ సందర్భం గా తిరుపతి పార్లమెం టు సభ్యులు ఎం గురుమూర్తి స్వగ్రామమైన మన్న సముద్రం గ్రామంలో ఎమ్మెల్యే, ఎంపీలకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రహదారిపై మురుగు నీరు

పాదచారులకు తప్పని కష్టాలు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: బంగారుపాలెం మండలం తగ్గువారిపల్లి పంచాయతీ అండారెడ్డిపల్లి గ్రామం బెంగళూరు మద్రాస్ జాతీయ రహదారి పై మురికి నీరు ప్రవహిస్తోంది. మురుగు నీరు ప్రవహించేందుకు సక్రమమైన కాలువలు లేక ఉన్న కొద్ది కాలువలలో వ్యర్థాలు అధికమై మురికి నీరంతా జాతీయ రహదారిపై ప్రవహిస్తోంది. పాదచారులకు దుర్వాసనతో రహదారి మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు పాదచారులు వాపోతున్నారు. నూతన మురికి కాలువ నిర్మించి మురికి నీరు పంపే విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోగా మురికినీరంతా జాతీయ రహదారిపై ప్రవహించడం పట్ల అనారోగ్యాల బారిన పడే పరిస్థితి ఎంతైనా ఉందని ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి మురికి కాలువలను శుభ్రం చేసి మురికి నీరు ప్రవహించే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారిపై ఉందని పేర్కొంటున్నారు. గాంధీ జయంతి రోజు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు ఆర్భాటంగా

రోడ్డుపై ప్రవహిస్తూ పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్న మురుగునీరు..

ప్రారంభించారని, కాని మురికినీరు తొలగించేందుకు కాలువలను శుభ్రం చేయకపోగా కాలువలో వ్యర్థాలు అధికమై దోమల బెడద ఎక్కువగా ఉందని పరిసర కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మురికి నీరు కాలువలలో ప్రవహిం చేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

చిరుత దాడిలో ఆవు దూడ మృతి..!

ప్రజాశక్తి - రామకుప్పం: అర్ధ రాత్రి ఓ ఆవు దూడ పై చిరుత పులి దాడి చేయగా.. దూడ మృతి చెందిందని ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని అటవీ సరిహద్దు లోని పెద్దూరు గ్రామంలో... శనివారం రాత్రి అడవి నుండి వచ్చిన చిరుత పులి ఒక చిన్న లేక దూడని గ్రామంలోకి వచ్చి హతమార్చిందని ప్రజలు భయాం దళనకు గురవుతున్నారు. ఇటీవలే పంద్యాల మడుగు వద్ద సైతం చిరుత దాడిలో ఆవు మృతి చెందిన ఘటన మరువక మునుపే మరో ఘటన మండలంలో చోటు చేసుకుంది. అటవీ అధికారులు దీనికి తగు చర్యలు తీసుకొని... బాధితులకి తగు న్యాయం చేయాలని కోరుతు న్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసన

ప్రజాశక్తి - కుప్పం: నియోజకవర్గంలో నాలుగు మండలాల పరిధిలో నియోజకవర్గ దళిత నాయకులు కన్నన్, సుబ్రమణి ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రతినిధి కన్నన్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గాన్ని ఆనాడు కంగుంది కుప్పం నుంచి నేటి ప్రపంచ వ్యాప్తంగా తెలిసిన కుప్పం నియోజకవర్గ స్థాయిని పెంచింది కేవలం నారా చంద్రబాబు అన్నారు. అయితే రాజకీయపరంగా ఎన్ని అవంతరాలు ఎదురైనా ఆయన నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేస్తూ రాష్ట్రంలో ఏవిధమైన సంక్షేమ పథకాన్ని మొదలు పెట్టినా కుప్పం నుంచే మొదలుపెట్టి దాని పర్యవసానాలను తెలుసుకొని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేశారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాంటి నాయకుని పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరించే విధానాలను ప్రజలు నేడు వ్యతిరేకిస్తున్నారన్నారు.న్యాయమే గెలుస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

గుడుపల్లి: గుడిపల్లి మండలం ఓ ఎన్ కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధి లో మాజీ జడ్పిటిసి బెట్టప్ప నాయుడు ఆధ్వర్యంలో చంద్ర బా బు నాయుడు అక్రమ అరెస్టుపై గ్రామ పంచాయతీ ప్రజలకు అవగాహన, కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు పై ఈ ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించి జైల్లో ఉంచిందని స్కిల్ డెవలప్‌మెంటు... ద్వారా రాష్ట్రంలో ఎంతోమంది యువత ఉపాధి పొందారని అలాంటి వ్యక్తిపై అక్రమ కేసు బనయించడం దారుణమని ఆయన పంచాయతీ గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: జగన్ రెడ్డి సీఎం అయ్యాక రాష్ట్ర ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాన రని జిల్లా టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, తూగుండ్రం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నేరజాక్షలు రెడ్డి అన్నారు. అనంతరం తూగుండ్రం గ్రామంలో ఆదివారం బాబుతో భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ శెట్టి, రాఘవేంద్ర, దినేష్ పాల్గొన్నారు.

యాదమరి: ఎన్ని రోజులు జైల్లో పెట్టినా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా జైలు నుండి బయటకు వస్తారని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని జొడిచింతల వద్ద మండల అధ్యక్షుడు మొరార్జీ యాదవ్ అధ్వర్యంలో అధినేత అరెస్ట్ పై నిరసన గళం విప్పి, రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అక్రమ కేసులతో ప్రతిపక్షాలను అణచి వేయలేరని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం చిత్తూరు గిడియాతం రహదారిపై అర్ధనగ్న ప్రదర్శన చేసి, నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్ పి జయచంద్ర నాయుడు, జిల్లా కార్యదర్శి టి హేమగిరి, రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం తెలుగు మహిళ, బీసీ సెల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ములగురి లత, ధరణి ప్రకాశ్, కొదండయ్య, బంగారుపాళ్యం, పూతలపట్టు మండలాల అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు, దొరబాబు చౌదరి, మండల ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ రబీ, మధు యాదవ్, మండల ఉపాధ్యక్షుడు సుభాష్ నాయుడు, సర్పంచ్ లు పత్తిపాటి భగవతి, హేమయ్య నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు గుణశేఖర్ రాయల్, మహిళా అధ్యక్షురాలు చిత్ర, నేతలు బొమ్మన చేను సుబ్రహ్మణ్యం, ఆరని బాలాజీ, లక్ష్మీపతి నాయుడు, దామోదరం నాయుడు, ఆశీర్వాదం, ఈశ్వర్, దొరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సంతోషం కొనసాగాలంటే జగనన్న మళ్లీ రావాలి : సెల్వమణి

ప్రజాశక్తి -నగరి : ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి..? అంటే సంక్షేమం, అభివృద్ధి కోసమని ప్రతి పేదవాడు ఎలుగెత్తి చెబుతున్నాడని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరులు వై. రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం నగరి పట్టణంలోని ఏజేఎస్ కళ్యాణ మండపం లో ఏపీకి జగనే ఎందుకు కావాలి? అనే అంశం. నగరి రూరల్ , మున్సిపాలిటీ సంబంధించిన వెసిపి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు వాలంటరీలు గృహసారధిలో కన్వీనర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రజలంతా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమా లతో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సంతోషం ఇలాగే కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావాల్సిందేనని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో నగరి మున్సిపాలిటీ , రూరల్ మండలం ఎంపీపీ, చైర్మన్ వైస్ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, పార్టీ కన్వీనర్లు గృహసారుదులు, కౌన్సిలర్లు, సర్పంచు లు, ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, వాలంటరీలు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి రోజా భర్త సెల్వమని

రాష్ట్రంలో టిడిపి, జనసేన ఉమ్మడిగా అధికారంలోకి రావడం ఖాయం: జనసేన

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: రానున్న శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి జనసేన అధికారంలోకి రావడం ఖాయమని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పొన్న యుగంధర్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ థామస్ లు అన్నారు. ఆదివారం గంగాధర నెల్లూరులో జనసేన ప్రాంతీయ కార్యాలయాన్ని వీరు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు. జనసేన టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ప్రజల ముందుకి వెళ్లి అభివృద్ధి చంద్రబాబు పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమవుతుందని అరాచక పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చామన్నారు. రాష్ట్రంలో అక్రమ కేసులకు టిడిపి జనసేన కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు మాట్లాడుతూ అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా ఎన్నికల ప్రచారంలో మరింత ముందుకు తీసుకెళ్లి గంగాధర నెల్లూరు నియోజక వర్గంలో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించు కోవడానికి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు మండల పార్టీ అధ్యక్షులు సురేష్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల జనసేన నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



ఘనంగా యాదవ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన సుధాయాదవ్

పజాశక్తి- తిరుపతి(మంగళం): రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం అనంతపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మంగళం రణధీరపురం గ్రామపంచాయతీ వైసీపీ నాయకులు తుంటి సుధా యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శ్రీవారి చిత్రపటాన్ని అందించారు. చైర్మన్ తో కేకును కట్ చేయించి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబు యాదవ్, కామాక్షి యాదవ్, మురగ యాదవ్, ముని యాదవ్, సమీర్ ఖాన్, నరసింహ పాల్గొన్నారు.

సేద్యంలో సేంద్రియం

- రసాయనాలకు దూరంగా
- ప్రకృతి వ్యవసాయంపై అవగాహన
- ఆకుల కషాయాల వినియోగం
- మక్కువ చూపుతున్న రైతులు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: రైతులు ఇప్పుడిప్పుడే సేద్యంలో సేంద్రియ ఎరువుల వాడకం పెంచుతూ రసాయన ఎరువులకు దూరమవుతున్నారు. పంటపై పురుగుల మందు పిచికారిని తగ్గిస్తున్నారు. పకృతిలో సహజ సిద్ధంగా లభించే ఆకులతో కషాయాలు తయారీ చేసుకుంటూ భూసారాన్ని పెంచుతూ ఖర్చులు తగ్గించుకుంటూ పంట సాగు చేస్తూ రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారు.

వెదురుకుప్పం మండలంలో 25 పంచాయతీలు ఉన్నాయి. ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించే వారే.. గతంలో రైతులు పంటలో రసాయనాలు మోతాదు ఎక్కువగా వాడేవారు. క్రమేపి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించి తగు సూచనలు, సలహాలు ఇస్తూ కొందరి రైతులకు కషాయాలను ఉచితంగా ఇవ్వడం, పంటపై పిచికారి చేస్తే మంచి ఫలితాలు లభిం చడం దీంతో రైతులు ఆకుల కషాయాలకు అలవాటు పడుతున్నారు. రసాయనాల ఖర్చును తగ్గించి, కషాయాలను సొంతంగా తయారు చేసుకుంటున్నారు. పంటలో పంచగవ్యం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం నీ మాస్త్రం ఘన జీవామృతం, కంపోస్టు , వేపపిండి, జనుము తదితర రకాల కషాయాలను విని యోగి స్తున్నారు. వెదురు కుప్పం మండలంలో సుమా రుగా 300 ఎకరాలలో సేంద్రి య సాగు చేస్తున్నారని అధికా రులు లెక్కలు చెబు తున్నారు. ఈ పద్ధతుల్లో వ్యవసా యం చేపట్టడం ద్వారా భూములో భూసారం కోల్పోదని దిగుబడి ఎక్కువగా వస్తుందని భూముల్లో భూసారం పెంచే వాన పాములు తయారవుతాయని పకృతి వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఈ పద్ధతిలో పండించిన పంటలో ఆరోగ్యం ఉంటుందన్నారు.

రైతు తయారు చేసిన జీవామృతం

సేంద్రియ పద్ధతిలో కషాయాల తయారీకి ఉపయోగించిన నాటు ఆవు పంచితంతో హనుమంత రెడ్డి

మానసిక ఒత్తిడి లేకుండా జీవించాలి

ప్రజాశక్తి ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్రతి మనిషి మానసిక ఒత్తిడికి లోను కాకుండా సంతోషంగా జీవించాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. పుత్తూరు పట్టణంలోని స్థానిక వాకర్స్ అసోసియేషన్ భవనంలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య అధ్యక్షులు రామచంద్ర నాయుడు, గౌరవాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రవి రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎన్.బి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి ప్రతిరోజు ఉదయం లేవగానే ఒక గంట పాటు నడవాలని వ్యాయామం చేయాలని అప్పుడే బీపీ షుగర్, హైపర్ టెన్షన్ వంటి వ్యాధులు నయమవుతాయన్నారు. మానసిక ఒత్తిడి ఎందువల్ల వస్తుందంటే పనిలో ఒత్తిడి ఉన్నప్పుడు వస్తుందన్నారు. ఆనందంగా నవ్వుతూ ఉన్నప్పుడు మానసిక ఒత్తిడి , బీపీ షుగర్ వంటి వ్యాధులు కూడా రావన్నారు. కష్టం వచ్చినప్పుడు కూడా ఒకరికొకరు ఆదుకుంటే మానసిక ఒత్తిడికి లోను కారని అప్పులు చేసినప్పుడు వారు వచ్చి ఏమంటారో తెలియదని మానసిక ఒత్తిడికి లోనవుతారని అలాంటివి లేకుండా ఉండాలన్నారు. అనంతరం ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ వారు రావిళ్ళ మాధవ నాయుడుని ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ గా ఎంపిక చేసినందుకు ఆయనను మానసిక వైద్య నిపుణులు ఎన్ బి సుధాకర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు రెడ, డాక్టర్ రవి రాజు, కోనేటి రవిరాజు చేతుల మీదుగా శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. సభ్యులు డాక్టర్ ఎన్‌బి సుధాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషనన్ కార్యదర్శి రఘు, గోపికృష్ణ, ద్వారకనాథశెట్టి, కుప్పయ్య శెట్టి, మాజీ అధ్యక్షులు కే మురుగేషన్ రెడ్డి, వాకర్స్ మహిళ సభ్యులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న చిన్నారి

ప్రాచీన భారతీయ శాస్త్రీయ కళ భరత నాట్యం

- స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పోణకా దేవసేనమ్మ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : మన దేశ కళ భరతనాట్యాన్ని నేటి తరం యువత, పిల్లలకు అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న నాట్య గురువు మల్లికకు తమవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పోణకా దేవ సేనమ్మ అన్నారు.గూడూరు పట్టణంలోని డీ.ఎన్.ఆర్ కమ్యూనిటీహాలులో జరిగిన కార్యక్రమంలో ఆమెతోపాటు డాక్టర్ రోహిణి పాల్గొని “అలిగిరీ నందిని” నృత్యంతో సరికొత్త ప్రపంచ రికార్డు నమోదు చేసిన చిన్నారులకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ లో శివ లలిత భరతనాట్య కళాక్షేత్రం సంస్థ అద్వర్యంలో భరతనాట్య కళాకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.గూడూరుకు చెందిన పిండి మల్లిక అధ్వర్యంలో శివ లలిత భరత నాట్య కళాక్షేత్రం సంస్థ ప్రారంభో త్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిక ద్వారా శిక్షణ పొందిన కళాకారులు ఐసీఎండీఏ సంస్థ ద్వారా ప్రతిభ చాటి సరికొత్త ప్రపంచ రికార్డు నమోదు చేశారు. దీంతో స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ, మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణిలు వారిని అభినందించి సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ మన దేశ సంస్కృతిలో భాగమైన భరతనాట్యాన్ని అభివృద్ధి పరిచేందుకు మల్లికా చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు మురళిక్రిష్ణ, రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ ముని గిరీష్,విశ్రాంత ప్రధాన అధ్యాపకులు, రచయిత టివిఎల్ ప్రసాద్,పిండి వెంకయ్య పాల్గొన్నారు.

ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా కరువు

రౌండ్ టౌబుల్ సమావేశంలో మేధావుల ఫోరం సభ్యులు

ప్రజాశక్తి -రేణిగుంట : ‘రాజ్యాంగ రక్షకులే ఒత్తిళ్లతో భక్షకులవుతున్నారు?’ అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరం సభ్యులు పాత చెక్ పోస్ట్ సమీపంలోని కన్వెన్షన్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరం సభ్యులు సమావేశం రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన మేధావులు, న్యాయవాదులు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, ఛార్టడ్ అకౌంటెంట్స్, రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. ఎపిలో శాంతి భద్రతలు పూర్తిగా కరువయ్యాయని మేధావులు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, న్యాయ వాదులు అభిప్రాయపడ్డారు. న్యాయానికి సంకెళ్లు వేస్తున్నారని ఏ ఆధారాలు లేని స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని వక్తలు అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ను నెలరోజుల పాటు జైలులో పెట్టడం బాధాకరమని న్యాయవ్యవస్థలను తప్పుదోవ పట్టిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. కక్షపూరితమైన వాతావరణం ఎపిలో నెలకొందని ఎపిలో రక్షకులే భక్షకులవుతున్నారని ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పూర్తిగా అపహాస్యం చేస్తున్నారని రాజ్యాంగ పరిరక్షణపై కలిసికట్టుగా యుద్ధం చేయాలని అభిప్రాయపడ్డారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలపై మేధావులు ప్రశ్నించాలని మేధావులు మౌనంగా ఉంటే సమాజానికి కీడు చేసినట్లవుతుందన్నారు. చంద్రబాబు అరెస్టు చేసిన పద్ధతి సరైంది కాదని రాజకీయ ఒత్తిళ్ళతోనే అక్రమ అరెస్టులు జరుగుతున్నాయని భావిస్తున్నామని మేధావులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే వెంటనే కేసులు అరెస్టులు రాష్ట్రంలో జరుగుతున్నాయని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వారిపైన నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో మేధావులు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్, లీగల్సెల్ నాయకులు ఉదయ్ కుమార్ రెడ్డి, వెంకటాపురం మాజీ ఎంపీటీసీ గజేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

నాగవిహారికి డాక్టరేట్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో స్టాటిస్టిక్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఆర్ అబ్బయ్య పర్యవేక్షణలో ‘స్టాటస్టికల్ క్రైటీరియా ఫర్ సెలక్షన్ ఆఫ్ ఫంక్షనల్ ఫార్మ్ ఇన్ రిగ్రేషన్ ఎనాలసిస్’ అనే అంశంపై రీసెర్చ్ స్కాలర్ కె. నాగవిహారి తన థీసిస్ ను పూర్తి చేసుకొని డాక్యుమెంట్ సమర్పించారు. ఇందుకు గాను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఇన్ స్టాటిస్టిక్స్ డాక్టర్ ప్రదానం చేసినట్లు ఎస్వీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించారు.